క్లుప్తంగా

యర్రాంజీ నాయక్‌కు నివాళి



యర్రాంజీ నాయక్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

పుట్టపర్తి అర్బన్: మండల పరిధిలోని పెడపల్లికి చెందిన యర్రాంజీ నాయక్‌కు మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు వడిత్యా శంకర్ నాయక్ తదితరులు ఘనంగా నివాళులర్పించారు. యర్రాంజీనాయక్ స్వగృహంలో వైకుంఠ సమారాధన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు యర్రాంజీ నాయక్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ ఏవీ రమణారెడ్డి, గోరంట్ల జెడ్పీటీసీ కాలే జయరాంనాయక్, మండల కన్వీనర్ నరసారెడ్డి, మల్లికార్జున నాయక్, తిరుపాల్ నాయక్, గంగాద్రి తదితరులు పాల్గొన్నారు .

16 లోపు టెండర్లు వేసుకోండి

ధర్మవరం అర్బన్: స్థానిక ఆర్టీసీ డిపో పరిధిలోని బత్తలపల్లి బస్‌స్టేషన్ ఖాళీ స్థలాన్ని అద్దె ప్రాతిపదిక పొందేందుకు ఈనెల 16వ తేదీలోపు టెండర్లు వేసుకోవాలని ఆర్టీసీ డీఎం సత్యనారాయణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యాపారవేత్తలు 15 సంవత్సరాల కాల పరిమితితో ఏదైనా వ్యాపారాలు చేసుకునేందుకు వీలుగా బత్తలపల్లి బస్‌స్టేషన్ వద్ద ఉన్న ఖాళీ స్థలం అద్దెకు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. 16వ తేదీలోపు టెండర్లు వేసుకుని, 18వ తేది బిడ్ సమర్పించాలన్నారు. 18వ తేది మధ్యాహ్నం బిడ్ తెరవడం జరుగుతుందన్నారు. కడపలోని ఆర్టీసీ జోన్-4 కార్యాలయంలో బిడ్ సమర్పించాలన్నారు. ఆసక్తి గల వ్యాపారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అక్రమాలకు తావులేకుండా ఇసుక పంపిణీ చేయాలి



మాట్లాడుతున్న ఆర్డీఓ వెంకటశివరామిరెడ్డి

బత్తలపల్లి: అక్రమాలకు తావులేకుండా ఇసుక పంపిణీ జరగాలని ధర్మవరం ఆర్డీఓ వెంకటశివ రామిరెడ్డి ఆదేశించారు. సోమవారం మండలంలోని నల్లబోయనపల్లి సమీపంలోని ఇసుక స్టాక్ పాయింట్‌ను తహసీల్దార్ శివశంకర్ నాయక్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇసుక టన్ను ఒక్కింటికి ప్రభుత్వ నిబంధనల మేరకు కేవలం రూ.277 చెల్లించాల్సి ఉంటుందన్నారు. రోజూ ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఇసుక యార్డులు తెరిచి ఉంచుతారన్నారు. ఈ సమయంలోనే ఇసుక తీసుకువెళ్లాల్సి ఉంటుందన్నారు. డిజిటల్ విధానంలో డబ్బులు చెల్లించాలని సూచించారు. కార్యక్రమంలో కార్యదర్శి నారాయణ స్వామి, పోలీసులు పాల్గొన్నారు.

రేపు మెగా జాబ్‌మేళా

ధర్మవరం రూరల్: పట్టణంలోని శ్రీనివాస డిగ్రీ, పీజీ కళాశాలలో ఈనెల 10న ఉదయం 9 గంటలకు మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ మునలిరెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. 2022-24 సంవత్సరంలో డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు రిజ్యూమ్‌తో ఈ జాబ్‌మేళాకు హాజరుకావొచ్చని పేర్కొన్నారు. మరింత సమాచారం కోసం 9014219361 నబర్‌కు సంప్రదించాలన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్టు

తాడిమర్రి: మండలంలోని పూలఓబయ్యపల్లి గ్రామం సమీపంలో పేకాట స్థావరంపై సోమవారం పోలీసులు దాడి చేశారు. బత్తలపల్లి మండలం మాల్యవంతం గ్రామానికి చెందిన నలుగురు, ధర్మవరం పట్టణానికి చెందిన ఒకరు, నార్పల మండలం బండ్లపల్లి, దుగుమర్రి గ్రామాలకు చెందిన ఇద్దరు, తాడిమర్రి గ్రామానికి చెందిన నలుగురు జూదరులు పట్టుబడ్డారు. వీరి నుంచి రూ.10,690 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

హంద్రీనీవా కాలువ పరిశీలన



వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

కదిరి అర్బన్: మండలంలోని పట్నం వద్ద హంద్రీనీవా కాలువను అధికారులతో కలసి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సోమవారం పరిశీలించారు. సెప్టెంబర్‌లో కాలువకు నీళ్ల వస్తాయని, అంతకు ముందే కాలువలో చెట్లు, పూడికను తొలగించాలని ఇరిగేషన్ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఉపాధి హామీ పథకంతో పనులు చేపట్టి త్వరితగతిన కాలువను శుభ్రం చేయించాలన్నారు. హంద్రీనీవా ఈఈ మురళి పాల్గొన్నారు.
తలుపుల: మండలంలో హంద్రీనీవా కాలవను సోమవారం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పరిశీలించారు. లక్కసముద్రం సమీపంలో, కొరుగుట్టుపల్లి సమీపంలో, ఓబీఆర్‌తండా సమీపంలోని సొరంగం వద్ద పరిశీలించి, ఏవైనా అడ్డంకులు వుంటే తొలగించాలని అధికారులకు సూచించారు.

పేదల పెన్నిధి వైఎస్సార్



కదిరిలో కేక్ కట్ చేస్తున్న సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్, నాయకులు



నల్లమాడ: వైఎస్సార్ విగ్రహం వద్ద సంబరాలు చేసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి తదితరులు

- మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, సమన్వయకర్త మక్బూల్ అహ్మద్

నల్లమాడ: మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి కొనియాడారు. నల్లమాడలోని వైఎస్సార్ కూడలిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దుద్దుకుంట మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా జలయజ్ఞం, ఆరోగ్యశ్రీ , ఇందిరమ్మ పక్కాగృహాలు, ఫీజురీయింబర్స్‌మెంట్, 108 తదితర సంక్షేమ పథకాలతో పేదలకు ఎంతో మంచి చేశారన్నారు. తండ్రి బాటలోనే తనయుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం శ్రమించారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే టీడీ నాగరాజారెడ్డి, ఎంపీపీ దుంగావత్ సునీతాబాయి, మాజీ ఎంపీపీ జయరామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కే.సూర్యనారాయణ, మాజీ కన్వీనర్ పొరకల రామాంజనేయులు, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎస్‌హెచ్ బాషా, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పొరకల రమణ, జిల్లా వ్యవసాయ సలహా బోర్డు సభ్యులు కే.రవిచంద్రారెడ్డి, సహకార సంఘం అధ్యక్షుడు ఎ.గంగిరెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రఘునాథరెడ్డి, మార్కెట్ యార్డు డైరెక్టర్ ఆసాది గంగిశెట్టి, సర్పంచులు ప్రసాద్, బొజ్జేనాయక్, కుళ్లాయప్ప, లింగమూర్తి, మాజీ సర్పంచ్ ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే టీడీ నాగరాజారెడ్డి, నాయకులు బాబావలి, షరీఫ్, హరినాథరెడ్డి, చక్రధర్‌రెడ్డి, వెంకటేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు. వైఎస్సార్ జయంతి సందర్భంగా దొన్నికోటలో నాగరాజునాయుడు తదితరుల ఆధ్వర్యంలో విద్యార్థులకు పెన్నులు పంపిణీ చేశారు.
కదిరి టౌన్: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ కార్యాలయం నుంచి నాయకులు ర్యాలీగా వచ్చి మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్, నాయకులు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్ర భాస్కర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా, మాజీ సమన్వయకర్త ఎస్ఎండీ ఇస్మాయిల్, లీగల్ సెల్ జోనల్ ఇంచార్జ్ లోకేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.
ధర్మవరంరూరల్/తాడిమర్రి/ముదిగుబ్బ: ధర్మవరం మండలం గొట్లూరులో సీనియర్ వైఎస్సార్‌సీపీ నాయకులు మారుతి, సంగాలప్ప ఆధ్వర్యంలో నివాళులర్పించారు. తాడిమర్రిలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అర్వేటి రామాంజనేయులు, సాయినాథ్‌రెడ్డి, మల్లప్పగారి మాధవరెడ్డి, శివారెడ్డి తదితర నాయకులు వైఎస్సార్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బ్యాల్ల కాటమయ్య పూలమాల వేశారు. ముదిగుబ్బలో వైఎస్సార్‌సీపీ ట్రేడ్ యూనియన్ మండల కార్యదర్శి చంద్రాయుడు ఆధ్వర్యంలో, దొరిగిల్లు, మలకవేమల క్రాస్‌లో సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, నాయకులు వేణుగోపాల్, కుల్లాయప్ప, ఆనంద్ స్వీట్లు పంచారు.
బత్తలపల్లి: బత్తలపల్లి కూడలిలో వైఎస్సార్ చిత్రపటానికి ఎంపీపీ బగ్గిరి త్రివేణి, మండల కన్వీనర్ జయరామిరెడ్డి, ఉపాధ్యక్షులు కోటి సురేష్, మాజీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి నివాళులర్పించారు. తంబాపురంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. సర్పంచులు సానే జయచంద్రారెడ్డి, అక్కిం దామోదర్, చెడిపోతుల గోపాల్, సింగిల్‌విండో డైరెక్టర్ ఈడిగ కాశప్ప, ఎంపీటీసీ సభ్యుడు కోటి నరేష్, మాజీ ఎంపీటీసీ మాతంగి రామాంజనేయులు, రైతు విభాగం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కమతం ఈశ్వరయ్య పాల్గొన్నారు.
ధర్మవరం: స్థానిక పీఆర్‌టీ సర్కిల్‌లో పట్టణంలోని 40 వార్డుల కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అలానే ఎర్రగుంట వై జంక్షన్, కొత్తపేటలో వైఎస్సార్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కౌన్సిలర్‌లు గుర్రం శ్రీనివాసరెడ్డి, చందమూరి నారాయణరెడ్డి, మాసపల్లి సాయికుమార్, కోటిరెడ్డి బాలిరెడ్డి, సీపీ నారాయణరెడ్డి, చాంద్‌బాష, ఉడుముల రాము,గుమ్మళ్లకుంట జయరామిరెడ్డి,బగ్గిరి బయపరెడ్డి, కడప రంగస్వామి, తొండమాలరవి, బుగ్గా నాగభూషణ, గుండా ఈశ్వరయ్య, కౌన్సిలర్‌లు, వార్డు ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు.
పుట్టపర్తి/పుట్టపర్తి రూరల్: బుక్కపట్నంలోని తేరు కూడలిలోని వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి... వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగలక్ష్మమ్మ, మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి మాజీ అధ్యక్షుడు రమణారెడ్డి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సిద్దరాంపురం కేశప్ప, స్నేహిన్‌రెడ్డి పాల్గొన్నారు. బ్రాహ్మణపల్లిలో మున్సిపల్ చైర్మన్ ఓబుళపతి, అర్బన్ మండల కన్వీనర్లు రంగారెడ్డి, నరసారెడ్డి పాల్గొన్నారు.
కనగానపల్లి/రామగిరి/చెన్నేకొత్తపల్లి: కనగానపల్లిలో ఎంపీపీ కుంపటి భాగ్యమ్మతో కలసి స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు నాగముని, అంకె అశోక్, గోపాల్, సీ.రవి, కుళ్లాయప్ప, ఈశ్వర్, వెంకటరామిరెడ్డిలు స్థానిక వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మద్దెలచెరువు, మామిళ్లపల్లి గ్రామాల్లో జెడ్పీటీసీ మారుతిప్రసాద్, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు గంగుల సుధీర్‌రెడ్డి, రమణారెడ్డి పాల్గొన్నారు. చెన్నేకొత్తపల్లి న్యామద్దెల సర్కిల్‌లో ఉన్న వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి జెడ్పీటీసీ గోవిందరెడ్డి, ఎంపీపీ అంజలి నివాళులర్పించారు. రామగిరిలో ఎంపీపీ నాగరాజు, జెడ్పీటీసీ నాగార్జున, కన్వీనర్ హనుమంతరెడ్డి నివాళులర్పించారు.
కదిరి అర్బన్/గాండ్లపెంట/తలుపుల/ఎన్‌పీకుంట/తనకల్లు/కొత్తచెరువు/పుట్టపర్తి అర్బన్/అమడగూరు/ఓడీచెరువు: కదిరి మండలం పట్నంలో జరిగిన వేడుకల్లో ఎంపీపీ అమరనాథ్‌రెడ్డి, వైఎస్ ఎంపీపీ ఆనంద్‌నాయక్, అగ్రి అడ్వైజరీ బోర్డు జిల్లా మెంబర్ సుధీర్‌రెడ్డి పాల్గొన్నారు. గాండ్లపెంటలో జరిగిన సంబరాల్లో మండల కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి, ఎంపీపీ జగన్మోహన్, జెడ్పీ మాజీ సభ్యుడు భాస్కరరెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఫయాజ్‌అలీ, బీసీ కన్వీనర్ లక్ష్మీనరసింహాగౌడ్, నాయకులు పామిడిఇక్బాల్, క్రిష్ణారెడ్డి, నరసింహులు, పాల్గొన్నారు. తలుపుల, బి కొత్తపల్లిలో వైఎస్సార్ విగ్రహానికి శ్రేణులు పూల మాలలు వేసి నివాళలర్పించారు. సింగల్‌విండో మాజీ అధ్యక్షుడు గిరిధర్‌రెడ్డి, కన్వీనర్ పయాజ్ అహమ్మద్, ఎంపీపీ రఫినాయక్, జెడ్పీ మాజీ సభ్యుడు సురేంద్రరెడ్డి, మాజీ ఎంపీపీ రామిరెడ్డి పాల్గొన్నారు. ఎన్‌పీకుంట మండల కేంద్రంతో పాటు వెలిచలమలలో పార్టీ మండల కన్వీనర్ కొత్త రంగారెడ్డి, వైస్ ఎంపీపీ కేశవరెడ్డి, ఎంపీటీసీ తిమ్మారెడ్డి, కోఆప్షన్ సభ్యుడు సుబహాన్, జేసీఎస్ కన్వీనర్ ఆదినారాయణ రెడ్డి వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. నల్లచెరువు, బొమిరెడ్డిపల్లిలో వైఎస్సార్ జయంతి సందర్భంగా జెడ్పీటీసీ బసిరెడ్డి అనిత, నాయకులు విశ్వనాథ్‌రెడ్డి, దశరథనాయుడు సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు శ్రీనాథ్‌రెడ్డి నివాళులర్పించారు. తనకల్లు, టీ. వంకపల్లిలోని మహానేత విగ్రహానికి గ్రామస్థులు, నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, ఎంపీటీసీ హిమధర్‌రెడ్డి, నాయకులు బైక్ భాస్కర్‌రెడ్డి, భక్తవత్సలరెడ్డి, శ్రీనివాసులునాయుడు, నాగభూషణరెడ్డి, కొండా మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు. కొత్తచెరువు మండలం భైరాపురం, లోచర్ల గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు వైఎస్సార్‌సీపీ నాయకులు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు రెడెప్పరెడ్డి, మాజీ సర్పంచ్ శ్యాంసుందర్‌రెడ్డి, కొడపగానిపల్లి రఘునాథరెడ్డి, దాల్‌మిల్ సూరి, మటన్ శంకర్, మాజీ ఎంపీపీ వడ్డే నారాయణ, టౌన్ కన్వీనర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. పుట్టపర్తి మండల పరిధిలోని పెడపల్లి, వెంగళమ్మచెరువు తదితర గ్రామాల్లో ఎంపీపీ ఏవీ రమణారెడ్డి, వైస్ సర్పంచ్ శ్రీనివాసులు నివాళులర్పించారు. అమడగూరు మండలంలో మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి సోదరుడు దుద్దుకుంట శ్రీనివాసరెడ్డి వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేశారు. కన్వీనర్ సూర్యనారాయణరెడ్డి, ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ కవిత శివశంకర్‌రెడ్డి, సర్పంచులు సురేంద్రరెడ్డి, శ్రీధర్ రెడ్డి, ఆదినారాయణ, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. ఓడీచెరువులో మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి సోదరుడు దుద్దుకుంట శ్రీనివాసరెడ్డి నివాళులర్పించారు. రోగులకు పండ్లు, బ్రెడ్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో కన్వీనర్ రాజునాయుడు, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ పర్వీన్‌భాను, జెడ్పీటీసీ కుర్లి దామోదర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి షామీర్‌బాషా, పాల్గొన్నారు.



బత్తలపల్లిలో కేక్ కట్ చేస్తున్న నాయకులు



ఎన్‌పీకుంట మండలం వెలిచలమలలో..

ఏపీ వైఎస్సార్‌టీఎఫ్ ఆధ్వర్యంలో ..

ప్రశాంతి నిలయం: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను ఏపీ వైఎస్సార్‌టీఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని కర్ణాటక నాగేపల్లిలోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఏపీ వైఎస్సార్ టీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పీవీ. రమణారెడ్డి, కొత్తచెరువు మండల ప్రధాన కార్యదర్శి క్రిష్టప్ప, బుక్కపట్నం మండల అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శి మహేష్ తదితరులు పాల్గొన్నారు.
పుట్టపర్తి: బుక్కపట్నం మండలం గూనిపల్లి, గౌకవారిపల్లి తదితర గ్రామాల్లో మహానేత వైఎస్సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సిద్దరాంపురంలో సర్పంచ్ రమణయ్య, పార్టీ నాయకులు స్నేహిన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ మల్లేష్ ,గూనిపల్లిలో సర్పంచ్ భాస్కర్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, రామలింగారెడ్డి, హరినాథరెడ్డి, గొల్ల చంద్ర, శ్రీనివాసరెడ్డి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కదిరి మండలం పట్నం వద్ద మహానేత విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు



గాండ్లపెంటలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం



తలుపులలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



ఎన్‌పీకుంట: వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



నల్లచెరువు: వైఎస్సార్ సర్కిల్లో కేక్ కట్ చేస్తున్న నాయకులు



తనకల్లులో డాక్టర్ వైఎస్సార్ జయంతిలో పాల్గొన్న నాయకులు



కర్ణాటక నాగేపల్లి వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు



గూనిపల్లిలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



కనగానపల్లి మండలం మామిళ్లపల్లిలో వైఎస్సార్ జయంతి వేడుకలు



ముదిగుబ్బలో కేక్‌కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు



గొట్లూరులో కేక్ కట్ చేస్తున్న పార్టీ అభిమానులు, కార్యకర్తలు



తాడిమర్రిలో నినాదాలు చేస్తున్న నాయకులు



రామగిరిలో జోహార్ రాజన్న అంటూ నినాదాలు చేస్తున్న దృశ్యం



చెన్నేకొత్తపల్లిలో కేక్ కట్ చేస్తున్న ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు



కొత్తచెరువులో వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న పార్టీ శ్రేణులు



పెడపల్లిలో వైఎస్సార్ విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న నాయకులు



అమడగూరులో వైఎస్సార్ జయంతి వేడుకల్లో కేక్ కట్ చేస్తున్న దుద్దుకుంట శ్రీనివాసరెడ్డి



ఓడీచెరువు: రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం



బ్రాహ్మణపల్లిలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

నల్లచెరువు: మండల కేంద్రంలోని వేణుగోపాలనగర్‌లో నివాసముంటున్న వెంకటరమణ కుమారుడు హరినాథ్(40) విద్యుత్ షాక్‌తో మృతిచెందాడు. సోమవారం సాయంత్రం 6 గంటల సమయంలో కాలనీలో ఉండే విద్యుత్ ట్రాన్స్‌ఫర్‌ను పట్టుకుని అయన మృతి చెందినట్లుగా తెలుస్తోంది. ఆయన మృతికి కారణాలు తెలియాల్సి ఉంది. ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ లింగన్న తెలిపారు.

పరామర్శ

ఓడీచెరువు: కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఓడీచెరువు మండల పరిధిలోని అచ్చామియాపల్లికి చెందిన దారా చిన్నవెంకటరమణ కుమారుడు దారా తిరుపాలు పుట్టపర్తి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి సోమవారం ఆస్పత్రికి వెళ్లి తిరుపాలును పరామర్శించారు. ఆయన వెంట చింతమానిపల్లి సర్పంచ్ జగన్‌మోహన్ చౌదరి, ఆదినారాయణరెడ్డి, వెంకటేష్, సయ్యద్ తదితరులున్నారు.

ఇసుక రీచ్ పరిశీలన

ముదిగుబ్బ: మండల పరిధిలోని ఉప్పలపాడు ఇసుక రీచ్‌ను సోమవారం మైనింగ్ ఏడీ రామ్మోహన్‌రావు, తహసీల్దార్ సరస్వతి పరిశీలించారు. ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన ఇసుక పాలసీ విధానం, ఇసుక నిల్వలు తదితర వాటిపై ఆరా తీశారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

మొహర్రం ప్రశాంతంగా జరుపుకోండి

తాడిమర్రి: ఈనెల 17న మొహర్రం ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ నాగస్వామి ప్రజలకు సూచించారు. స్థానిక పోలీసుస్టేషన్‌లో సోమవారం మండలంలో మొహర్రం ఉత్సవాలను నిర్వహించే గ్రామ పెద్దలు, ముల్లాసాబ్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. పీర్ల చావిడివద్ద డీజేలు, సౌండ్ స్పీకర్లు పెట్టకూడదన్నారు. రాజకీయ పార్టీలకు చెందిన జెండాలను ఉంచడం, అలాగే కులాలు, రాజకీయ పార్టీలకు చెందిన టీ షర్టులు ధరించవద్దని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఎస్ఐలు సూర్యనారాయణరాజు, వన్నప్ప, సిబ్బంది పాల్గొన్నారు.

మధ్యంతర భృతి ప్రకటించాలి

గాండ్లపెంట: రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 25 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని సోమవారం యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి వై.వి.సుబ్బారెడ్డి డిమాండ్ చేశారు. మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలన్ల విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గుతూ వస్తోందన్నారు. సర్కార్ పాఠశాలల భవిష్యత్ అగమ్యగోచరంగా మారినందున వెంటనే 117 జీఓ రద్దుచేయాలని డిమాండ్ చేశాడు. బకాయిలను వెంటనే విడుదల చేయాలని నాయకులు కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు రమణానాయక్, ఖాదర్‌బాషా, మల్లికార్జున, నాగరాజు నాయక్, లక్ష్మీప్రసాద్ పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ



మాట్లాడుతున్న ఆర్‌బీఎస్‌కే జిల్లా ప్రోగ్రాం అధికారిణి నివేదిత

పుట్టపర్తి అర్బన్: వసతి గృహాల్లో ఉన్న విద్యార్థుల ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆర్‌బీఎస్‌కే జిల్లా ప్రోగ్రాం అధికారిణి నివేదిత పేర్కొన్నారు. సోమవారం పుట్టపర్తి మండలం జగరాజుపల్లి కేజీబీవీ పాఠశాలను ఆమె తనిఖీ చేశారు. వంట గదులు, హాస్టల్ గదులు, మరుగుదొడ్లు పరిశీలించి పౌష్టికాహారం, పరిసరాల పరిశుభ్రతపై సూచనలు, సలహాలిచ్చారు.

అనారోగ్యంతో నైట్ వాచ్‌మెన్ మృతి

చెన్నేకొత్తపల్లి: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో నైట్ వాచ్‌మెన్‌గా పని చేస్తున్న నాగరాజు (54) అనారోగ్యంతో మృతి చెందాడు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో చెట్టు కింద కూర్చొని అక్కడే మృతి చెందాడు. అక్కడే ఉన్న జెడ్పీటీసీ గోవిందరెడ్డి, ఎంపీపీ అంజలి, ఎంపీడీఓ మోహన్ కుమార్ అక్కడి చేరుకుని నివాళులర్పించారు. ఎస్ఐ వెంకటేశ్వర్లు మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించి మృతదేహాన్ని వారికి అప్పగించారు.

జీఓ 117 వెంటనే రద్దు చేయాలి



మాట్లాడుతున్న ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అశోక్ కుమార్

బత్తలపల్లి: రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే జీఓ నంబర్ 117 వెంటనే రద్దు చేయాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోనంకి అశోక్‌కుమార్ డిమాండ్ చేశారు. ఏపీటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని ఉన్నత పాఠశాలలు, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలను సందర్శించారు. ఉపాధ్యాయులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అశోక్‌కుమార్, రాష్ట్ర కౌన్సిలర్ బీకే ముత్యాలమ్మ, జిల్లా ఉపాధ్యక్షుడు కప్పల బలరాముడు మాట్లాడుతూ జీవో నంబర్ 117 వల్ల ప్రాథమిక పాఠశాలలు పూర్తిగా నిర్వీర్యం అయినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 12 వేలకు పైగా ప్రాథమిక పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారిపోయాయని పేర్కొన్నారు. వేలాదిగా ఉపాధ్యాయ పోస్టులు రద్దు అయినట్లు వెల్లడించారు. గతంలో మాదిరిగా ప్రాథమిక పాఠశాలలను ఒకటి నుంచి 5వ తరగతి వరకు కొనసాగించాలని కోరారు. పాఠశాలల విలీనాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. తెలుగు, ఆంగ్ల మాధ్యమాలను సమాంతరంగా కొనసాగించాలని కోరారు. తల్లికి వందనం పథకాన్ని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మాత్రమే అందించాలని విన్నవించారు. సమావేశంలో మండల శాఖ అధ్యక్షులు గోపాల్, ప్రధాన కార్యదర్శి నాగశేషన, నాయకులు నాగరాజు, తిమ్మప్ప, నాగేశ్వరయ్య, కిషోర్, హరికృష్ణ, మస్తాన్‌వలి పాల్గొన్నారు.

ఏకలవ్య జయంతిని అధికారికంగా నిర్వహించాలి

పుట్టపర్తి అర్బన్: ఎరుకుల ఆరాధ్యదైవం ఏకలవ్య జయంతిని ప్రభుత్వం అధికారికంగా ప్రతి ఏటా నిర్వహించేలా ప్రకటన చేయాలని ఏపీ ఎరుకుల ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు సాకే గోవింద్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ వద్ద ఎరుకుల పోరాట సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ఇన్‌చార్జ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గంగులప్ప, జనరల్ సెక్రెటరీ సురేష్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ముత్యాలమ్మ, జిల్లా అధ్యక్షులు సాకే రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.